ఉదయమే అపార్ట్‌మెంట్‌లో రెండో ఫ్లోర్‌లో, ఒక ఫ్లాట్‌లో మేం ప్రవేశించాం. స్వంత ఇల్లు సమకూరనంత వరకూ పెట్టేబేడా సర్దుకుని మనకు అద్దెకిచ్చినవాళ్లు కదలమనగానే ఇళ్లు మారుతూనే వుండాలి.

మా ఇద్దరు పిల్లలూ ఎక్కడెక్కడో చదువుతూండడం వల్ల నేనూ శ్రీమతీ మాత్రమే వుంటున్నాం ప్రస్తుతం. భార్యాభర్తలు తొలి




కథా నిలయం
శ్రీకాకుళం

రోజుల్లో స్వర్గ సుఖాల్లోనూ, తుది రోజుల్లో సుఖదుఃఖాలలోనూ ఇద్దరే వుంటారు. ఎవరూ తోడు వుండరు. దేవుడు మనిషి జీవితంలో ఏర్పాటు చేసిన అపూర్వమైన బంధం ఇది.

ఆ రోజు వంట చేయడం కష్టం కాబట్టి హోటల్‌కి వెళ్లి కారేజి పట్టుకొచ్చాను. నేను ఇంట్లో ప్రవేశించగానే -

“విన్నారా...! ప్రక్క ఫ్లాట్‌లో ముసలి దంపతులకు చిన్నారి పాప. దానితో

# బాంధవ్యాలు

నానా పాట్లూ పడుతున్నారు. వినడానికి ఎలా వుందీ... సిగ్గు లేకపోతే సరి" అంది శ్రీమతి మూతి ముప్ఫై మూడు వంకర్లు తిప్పుతూ.

"అదేమిటి? ఆ వయసులో పిల్లలు వుండకూడదా? కాస్త ఆలస్యంగా రాకూడదా" అన్నాన్నేను.

ఆడాళ్లు చెప్పింది శ్రద్ధగా వినడం తప్పితే, కౌంటర్ వేశామంటే ఇంతే సంగతులు... వాళ్లకు చాలా కోపం వచ్చేస్తుంది.

"చాల్లెండి చోద్యం. ఏ వయసులో ముచ్చట ఆ వయసులో అయితేనే చూడడానికి ముద్దుగా వుంటుంది. ముసలాళ్లు బాగా అలంకరించుకుంటే ఏమంటారు? ముసలాళ్లకు దసరా పండుగ అనరూ? అదేంటి వెంటనే.

ఇంతకీ నువ్వు అంత తొందరగా వాళ్లకు లేటు వయసులో పాప పుట్టిందనే నిర్ణయానికి ఎలా వచ్చేవు? ఆమెతో మాట్లాడేవా?"

"లేదు... ఆమె అస్తమానూ ఏడుస్తూ... ఈ వయసులో నాకు దేవుడు పసిపిల్లను అప్పజెప్పేడు. ఏది ఏమైనా చేసిన పాపాలకు శిక్ష అనుభవించాల్సిందే... అనుకుంటూ, ముక్కు చీదుకుంటూ, కళ్ళు తుడుచుకుంటూ పసిదాన్ని చంకనేసుకుని తిరుగుతోందండీ... పాపం పిల్లేమో చంక దిగడంలేదు".

"అదిగాదే... ఇంతటి కల్పనా చాతుర్యం వున్న నువ్వు తెలుగు టి.వి. సీరియల్స్‌కి స్క్రీన్‌ప్లే రాయడానికి బాగా పనికివస్తావు. లక్షలకు లక్షలు వస్తాయి. మా ఫ్రెండొకడు టీ.వీ ఛానల్ లో పనిచేస్తున్నాడులే... కనుక్కుంటానుండు" అన్నాను.

"ఇక ఆపండి, ఇంతకీ భోజనం తెచ్చారా, ఖాళీ కారేజీతో వచ్చారా?" అంది దెప్పుతూ.

"ఖాళీ గిన్నెలు తెస్తే నువ్వూరుకుంటావా?" అంటూ వుండగానే అప్పటికే ప్యాకింగ్ విప్పి డైనింగ్ టేబుల్ మీద భోజనాలు సర్దేసింది.

భోజనాలు చేసేశాం. మూడు రోజుల్నుంచి సర్దడాలూ, విప్పడాలూ, బస్తాలు కుట్టడాలూ అవడం మూలాన్న కడుపులో కాస్త ఆహారం పడగానే, ఒళ్ళు హూనం అయిపోయి వుందేమో... నిద్ర పట్టేసింది.

నిద్ర లేచేసరికి వంటగదిలోంచి గిన్నెల చప్పుడుతో పాటే, నా శ్రీమతి ముక్కుచీదడాలూ వినిపిస్తున్నాయి. గభాల్న లేచి వంటింట్లోకి పరుగెత్తాను. మా తాలూకా ముసలివాళ్లెవరైనా పైకెళ్ళిపోయారో ఏమోనన్న ఆందోళనతో...

నన్ను చూడగానే "పాపిష్టిదాన్ని అపార్థం చేసుకున్నాను. విషయం తెలుసుకోకుండా ఎదుటివాళ్ళని విమర్శించకూడదు. పాపం శమించుగాక. పాపం... కడుపుకోత ఒకవైపు, ఈ వయసుగాని వయసులో పసిపిల్ల పెంపకం మరో వైపు. ఇంత దారుణమైన శిక్షలు ఎందుకు విధిస్తాడు భగవంతుడు?" అనుకుంటూ తనలో తాను బాధపడిపోతూంది.

కె.బి. కృష్ణ

"అవునుగానీ ఏం జరిగింది?" అన్నాను వెనకనే వుండి.

"చూసారా, చూసారా... ఎంత తప్పు చేసానో? ప్రక్క ఫ్లాట్‌లో వున్న వాళ్లమ్మాయి పాపను కని చనిపోయిందట. అందుకని పాపను వీళ్లే తెచ్చి పెంచుకుంటున్నారట. పాపను మీరే తీసుకెళ్లి పెంచుకోండని అప్పగించేశాడట అల్లుడు. మరి అతనికి మరో పెళ్లికి పాప అడ్డంకదా! చూసారా కలికాలం... కడుపు తీపి కూడా వుండడం లేదేమిటండీ?" అంటూ వాపోతోంది.

"అయ్యో! అలాగా. ఎంతపని జరిగింది? మనం సాయంత్రం వెళ్లి పలకరించుదాం. అవునే... నువ్వన్నది నిజం. డబ్బూ, సుఖం, భోగాలూ... వీటిముందు ఏ మాత్రం ఖరీదులేని బాంధవ్యాలు వెలవెలబోతున్నాయ్. దానికి ఇదే ఉదాహరణ కదా!" అన్నాను.

"అవునండీ... నేను వాళ్లను అపార్థం చేసుకుని కామెంట్ చేసినందుకుగాను, వచ్చే శుక్రవారం పూర్తి ఉపవాసం వుండి లక్ష్మీదేవిని ప్రార్థిస్తానండీ... పాపను చల్లగా చూడమని" అంది కంటి నిండా నీళ్ళతో.

"పోన్లే ఇక బాధపడకు. ముఖ్యమైన సామాన్లు సర్దేసెయ్. వాళ్లను పలకరించి వద్దాం" అంటూ నేను ఆలోచనల్లో పడ్డాను.

సంతానానికి వివాహాలు చేసేయగానే బాధ్యతలు పూర్తికావు. మనిషి జీవితంలో ఎన్నో దశలు, అంతర్దశలు. అవన్నీ విజయవంతంగా. నిర్విఘ్నంగా పూర్తయితేనే జీవితానికి శాంతి. సౌభాగ్యం, నిశ్చింత వుంటాయి. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే మనిషి కృంగిపోతాడు. పసిపాపను చూసుకోడానికి అవకాశం లేకుండా, నవమాసాలూ మోసిన తల్లిని తీసుకువెళ్ళిపోయిన దేవుణ్ణి ఏమనాలి?

నా మనసు వికలమైపోయింది. ●




నెల్లూరు ఐఎమ్ఎ హాలులో జరిగిన సోమిరెడ్డి జమున స్మారక అవార్డు ప్రధానోత్సవంలో డా॥ పెళ్లకూరు జయప్రద రచించిన 'ప్రవహించే కాలం' కవితా సంకలనాన్ని సోమిరెడ్డి వెంకటశేషారెడ్డి ఆవిష్కరించారు. చిత్రంలో (ఎడమ నుంచి) శ్రీమతి కె. సుచరిత, శ్రీమతి దోర్నాదుల సుబ్బమ్మ, డా॥ పెళ్లకూరు జయప్రద సోమిరెడ్డి, సోమిరెడ్డి వెంకటశేషారెడ్డి, ప్రొ॥ రామచంద్రమౌళి, డా॥ చంద్రమౌళి.